

చెత్తను తొలగించిన పారిశుధ్య సిబ్బంది

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పరహాలయ్యపేటలో ఉన్న పెద్ద డ్రెయిన్ వద్ద ఉన్న చెత్తను ఎట్టకేలకు పారిశుధ్య సిబ్బంది తొలగించారు. 15 రోజుల క్రితం డ్రెయిన్‌లోంచి పూడికను తీసి అలానే



పరిశుభ్రంగా ఉన్న కల్వర్టు

వదిలేశారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 7వ తేదీన 'చెత్తను తీశారు-అలాగే వదిలేశారు' అనే శీర్షికన ప్రజాశక్తి వెలుగులోకి తెచ్చింది. దీనిపై స్పందించిన సానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.ఆదినారాయణ ఆదేశాలతో సిబ్బంది మంగళవారం ఆ చెత్తను తొలగించారు.

ముందే స్థానిక సమరం


- కసరత్తులు ప్రారంభించిన ఈసీ
- సిద్ధమవుతున్న ఆశావహులు
- వచ్చే నెల 15లోగా వార్డుల పునర్విభజన
- నవంబర్ 15లోగా ఓటర్ల జాబితా

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

మూడు నెలల ముందే స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ప్రీ ఎలక్షన్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. 2026 జనవరిలో పంచాయతీ ఎన్నికలు, జులై నుంచి ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. అనుకున్న దానికంటే మూడు నెలల ముందుగానే పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయనే సంకేతాలు రావడంతో గ్రామాల్లో అప్పుడే ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్ స్థానాలకు పోటీ చేసే ఆశావహులు పావులు కదపడం మొదలుపెట్టారు. వచ్చే ఏడాది జనవరిలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, ఎన్నికల నిర్వహణ అదే రోజు ఫలితాలను వెల్లడించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజన, డిసెంబరు 15లోగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఈసీ ఆదేశాలు ఇచ్చింది. నవంబర్ 15లోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, 30లోగా పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలని యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చింది.

ఉత్సాహంగా ఆశావహులు

కాకినాడ జిల్లాలో 21 మండలాల పరిధిలో 412 గ్రామాలుండగా 385 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో4,328 వార్డులున్నాయి. సుమారు 430 ఎంపిటిసి స్థానాలు, 20 జడ్‌పిటిసి స్థానాలున్నాయి. సాధారణ సమయానికంటే మూడు నెలలు ముందుగానే ఎన్నికలు జరపనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఆశావహులు ఉత్సాహంగా కనిపిస్తున్నారు. తొలిత పంచాయతీ ఎన్నికలు జరగనుండడంతో ఆయా గ్రామాల్లో ఇప్పుడిప్పుడే రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది. గ్రామ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనుండడంతో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రయత్నాలను చేస్తున్నారు. ఆయా పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు కావలసి ఉంది. ఈ నేపథ్యంలో తమకు అనుకూలంగా రిజర్వేషన్లు వస్తాయని భావిస్తున్న పలువురు తమ ప్రయత్నాల్లో కొనసాగుతున్నారు. ఎలాగైనా గ్రామపంచాయతీలో పట్టు సాధించాలని తాపత్రయంతో సాగుతున్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా ముందున్నామంటూ సంకేతాలు ఇస్తున్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తమకే అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గతం కంటే భిన్నంగా గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తామంటూ హామీలను సైతం ఇస్తున్నారు. కులాలు, వర్గాల వారీగా కలుస్తూ తమ తమ ప్రతిపాదనను వాళ్ళ ముందు ఉంచుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో టిడిపి, జనసేన ముఖ్య నేతలు చుట్టూ తిరుగుతున్నారు. పంచాయతీల్లో పట్టు కోసం ఆశావాహులు చేయని ప్రయత్నం అంటూ లేదు.



గతంలో ఇలా...

2021 ఫిబ్రవరి 8న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1103 పంచాయతీలకు నాలుగు దశల్లో ఎన్నికలు జరిగాయి. తొలి దశలో కాకినాడ, పెద్దాపురం డివిజన్లలో నిర్వహించారు. కాకినాడ డివిజన్లో 140 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నోటిఫై చేయగా, 13 స్థానాలకు ఎన్నిక ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 127 స్థానాలకు 345 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 1622 వార్డు సభ్యుల స్థానాలకు, 430 స్థానాలకు ఎన్నిక ఏకగ్రీవం కాగా మిగిలిన 1191 స్థానాలకు 2,650 మంది అభ్యర్థులు అప్పట్లో పోటీలో నిలిచారు. పెద్దాపురం డివిజన్ పరిధిలో 226 సర్పంచ్ స్థానాలకు గానూ 17స్థానాలకు ఎన్నిక ఏకగ్రీవం కాగా, మిగిలిన 209 స్థానాలకు 571 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. 2478 వార్డు సభ్యుల స్థానాలకు, 396 స్థానాలు ఏకగ్రీవమై మిగిలిన 2,082 స్థానాలకు 4704 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తంగా 336 సర్పంచ్ స్థానాలకు 916 మంది సర్పంచ్ అభ్యర్థులు, 3,273 వార్డు సభ్యుల స్థానాలకు 7,354 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాలకు 2021 ఏప్రిల్ 8న ఎన్నికలు పూర్తయ్యాయి. ఉమ్మడి జిల్లాలో 3,561 పోలింగ్ కేంద్రాల్లో 61 జెడ్పిటిసీ స్థానాలు, 999 ఎంపిటిసి స్థానాలకు జరిగిన ఎన్నికలలో 64.05 శాతం పోలింగ్ నమోదయింది. మొత్తం 29,97,485 మంది ఓటర్లుండగా 19,19,961 మంది తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. అయితే కోర్ట్ ఆదేశాల మేరకు అప్పట్లో ఫలితాల వెల్లడి బాగా ఆలస్యం అయింది. దింతో 2021 సెప్టెంబరు 19న ఓట్లు ఫలితాలు వెల్లడయ్యాయి. 82 ఎంపిటిసి స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిలో వైసిపి 77 స్థానాల్లో, జనసేన, ఇండిపెండెంట్ అభ్యర్థులు రెండేసి స్థానాల్లో, టిడిపి ఒక స్థానంలో ఏకగ్రీవమయింది. వివిధ కారణాలతో రాజమహేంద్రవరం రూరల్ జడ్‌పిటిసి స్థానానికి, 5 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగలేదు. 234 జడ్‌పిటిసి అభ్యర్థులు, 2,620 ఎంపిటిసి అభ్యర్థులు పోటీలో నిలిచారు. 17,91,531 ఎంపిటిసి ఓట్లు, 19,23,295 జడ్‌పిటిసి ఓట్లు లెక్కింపు జరిపారు. ఇప్పుడు జిల్లాల విభజన జరగడంతో ఆయా జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

'ఆక్వారంగాన్ని ఆదుకోవాలి'

ప్రజాశక్తి - తాళ్లరేవు

విదేశీ ఆంక్షలతో కుదేలైన ఆక్వా రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు కోరారు. మంగళవారం స్థానిక ప్రజా సంఘాల భవనంలో ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఫీడు ధర, ఇతర ఖర్చులు పెరగడంతో ఆక్వా రంగం కుదేలై రైతులు అప్పులు పాలవుతున్నారని అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 58 శాతం సుంకంతో ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేలా నాణ్యమైన సీడు, ఫీడుతోపాటు, విద్యుత్, ఇతర పెట్టుబడిలపై రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆక్వారంగ సబ్సిడీలు కేంద్రం భరించేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఆక్వా రైతుల సమస్యలపై ఈనెల 11వ తేదీన విజయవాడలో జరిగే సదస్సుకు ఆక్వా రైతులు తరలిరావాలని ఆయన కోరారు. ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి.ఈశ్వరరావు, కె.శ్రీనివాస్, రైతులు వైదాడి నూకరాజు, దున్న మోహన్‌రావు, ఎం.శివ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి సిహెచ్.సంతోష్‌కుమార్, ఆక్వా రైతులు నర్రు వీరబాబు, ఎల్ల మహేశ్వరరావు, పి.ప్రసాద్, పి.నరేంద్రరెడ్డి, సిహెచ్. అజయ్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణం

ప్రజాశక్తి - పిఠాపురం

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా సూచించారు. పీఠం సప్తమ పీఠాధిపతి హుస్సేన్ షా 120వ జయంతిని పురస్కరించుకుని ఆశ్రమ ప్రాంగణంలో మంగళవారం సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ మాట్లాడారు. అనంతరం 'మాతృ వందనం' పుస్తకాన్ని ఉమర్ అలీషా ఆవిష్కరించారు. అనంతరం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. పక్షుల ఆహారం కొరకు తయారుచేసిన ధాన్యపు కుచ్చులను సభలో పంపిణీ చేశారు. హుస్సేన్ షా కవి స్మారక



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉమర్ అలీషా

సాహితీ పురస్కారంతోపాటు, నగదు బహుమతిని ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత సంస్కృత విభాగాధిపతి ఆచార్య గోరుగొంతు అక్కుభట్లుశర్మ, నాగులాపల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు చింతపల్లి అప్పారావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, ఆకుల రవితేజ, డాక్టర్ పింగళి ఆనందకుమార్, ప్రసాదవర్మ, ఎవివి.సత్యనారాయణ, సూర్యలత, సాహితీ సమితి కార్యదర్శి దాయన సురేష్ చంద్రజీ, మురళీకృష్ణ, వెంకటేశ్వరశర్మ, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై వైసిపి ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ, పెద్దాపురం

కాకినాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద వైసిపి ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి వంగా గీత, మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఖరీఫ్‌లో సాగుకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాల్సిన కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఫలితంగానే నేడు రైతులు యూరియా కోసం పడిగాపులు పడాల్సి వస్తుందని విమర్శించారు. అనంతరం ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బెజవాడ సత్యనారాయణ, పితాని శ్రీనివాసరావు, జమ్మలమడుగు నాగమణి, అల్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద అన్నదాత పోరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎఒ



పెద్దాపురం ధర్నాలో వైసిపి నేతలు

మాధవరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ రైతులందరికీ అవసరం మేరకు యూరియా అందించాలని, బ్లాక్ మార్కెట్లో ఎరువుల అమ్మకం నియంత్రించాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు తోట నరసింహం, ముద్రగడ గిరిబాబు, దవులూరి దొరబాబు, నాయకులు తోట రాంజీ, నెక్కంటి సాయిప్రసాద్, కాపుగంటి కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

'నూతన వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలి'

ప్రజాశక్తి - కాకినాడ, కరప

నూతన వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని యుటిఎఫ్ నాయకులు ఐ.ప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక యుటిఎఫ్ హోంలో యుటిఎఫ్ రణభేరి కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ వేతన సవరణ సంఘం వేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి పార్టీల నేతలు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక బకాయిలు విడుదల చేస్తామని, పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేస్తామని, మధ్యంతర భృతి చెల్లిస్తామని, కరువు భత్యం క్రమంగా మంజూరు చేస్తామని హామీలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రతీ నెల ఒకటో తేదీన జీతాలు ఇవ్వడం, అరకొరగా కొన్ని బకాయిలు విడుదల చేయడం మినహా మిగిలిన ఏ రకమైన ఇతర ఆర్థిక బకాయిలు చెల్లించలేదన్నారు. ప్రతీసారి పలు సమావేశాల్లో ప్రభుత్వానికి విన్నవించినా పెడచెవిన పెడుతున్నారన్నారు. దీంతో రణభేరి పేరుతో ఆర్థిక సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కారం కోసం సమాయత్తం అవుతున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో



రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

జరిగే రణభేరీ కార్యక్రమాల అనంతరం 25వ తేదీన విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వం దృష్టికి తమ ఆర్థిక సమస్యలు, బోధనేతర పనులు విషయం తెలియజేసి, తదుపరి ప్రభుత్వ నిర్ణయం బట్టి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటారని తెలిపారు. కావున ఈ జాతను, విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కరప మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం అధ్యక్షుడు అర్జున్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐ.ప్రసాదరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమణ, తలాటం శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పాత పోలీసు స్టేషన్ వద్ద మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం నిర్వహించారు. తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, అంకం ఓంకృష్ణ, పాఠంశెట్టి రమేష్, సత్తి సోమరాజు, కాయల మణికంఠ, అడబాల వీరబాబు, శ్రీమన్నారాయణ, కనకరాజు పాల్గొన్నారు.

నేడు కొబ్బరి ఫలసాయానికి వేలం

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని కోలంక పంచాయతీకి చెందిన కొబ్బరి చెట్లు ఫల సాయాన్ని బుధవారం వేలం వేయనున్నట్లు ఎంపిడిఒ జె.రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల కాలపరిమితతో ఫలసాయానికి వేలం వేస్తామని అన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు రూ.5 వేలు ధరావత్తు చెల్లించి, మధ్యాహ్నం 2 గంటలకు వేలం పాట నిర్వహిస్తామని అన్నారు. కొబ్బరి చెట్లను నాలుగు భాగాలుగా విభజించినట్లు ఆయన తెలిపారు. హెచ్చు పాటదారుడు సాల్వెన్స్ సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు.

ముద్రగడను కలిసిన మాజీ ఎంఎల్‌ఎ వర్మ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మాజీ మంత్రి, వైసిపి పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభంను మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎస్.వర్మ కిర్లంపూడిలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆయనకు స్వాగతం పలికారు.

హెచ్‌ఐవిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి ఒక్కరూ హెచ్‌ఐవిపై అవగాహన పెంచుకోవాలని సిబిసి ప్రోగ్రాం మేనేజర్ ఎం.లక్ష్మణాచారి అన్నారు. మంగళవారం స్థానిక మహారాణి కళాశాలలో కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి అధ్యక్షతన ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవి లైంగిక చర్య ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్ అన్నారు. ఇది సిడివై కణాలను నాశనం చేయడం ద్వారా రోగ నిరోధక వ్యవస్థను ప్రభావితం చేస్తుందన్నారు. ఎఆర్‌టి వంటి థెరపీ ద్వారా చికిత్స అందించవచ్చన్నారు. హోమియోపతిలో అశ్వగంధి రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో దివ్య ఔషధంగా పని చేస్తుందన్నారు.

ప్రగతిలో ఎలక్ట్రిక్ వెహికల్స్ డే

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ డేని నిర్వహించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు, పవర్ ఫజిల్ అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ ఎనర్జీ యొక్క ఉపయోగాలను తెలుసుకోవాలని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.నరేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కెవి.దుర్గాప్రసాద్, డైరెక్టర్ ఎంవి.హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డాక్టర్ కె.సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నవరంలో అన్నదానం

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం మెయిన్‌రోడ్‌లో సత్యదేవ వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం ఛైర్మన్ ఐవి.రోహిత్ పాల్గొని అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనసైనికుల కుటుంబాలకు చెక్కుల అందజేత

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ప్రమాదంలో మరణించిన జనసేన కార్యకర్తల కుటుంబాలకు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. ఇటీవల పట్టణానికి చెందిన అలిశెట్టి వెంకటరమణ, దుర్గాడ గ్రామానికి చెందిన చేచెట్టి రాంబాబు మృతి చెందారు. ఆయా కుటుంబాలకు జనసేన పక్షాన ప్రమాద బీమా సొమ్ము రూ.5 లక్షల చొప్పున చెక్కులను జిల్లా జనసేన అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, నాయకుడు గరగ తాతాజీ, జ్యోతుల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు, నాయకులు కడారి తమ్మయ్యానాయుడు, బస చిట్టిబాబు, సూరిశెట్టి జయకృష్ణ పాల్గొన్నారు.

ప్రతి రైతుకూ అందుబాటులో యూరియా

ప్రజాశక్తి - పిఠాపురం


కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు యూరియా అందిస్తోందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎస్.వర్మ అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ పంటకు కావలసిన సుమారు 22,359 మెట్రో టన్నుల యూరియాను రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. యూరియా అందజేసే చోట ఆధార్ కార్డు, పాస్ బుక్ చూపి ప్రతి రైతుకి ఇస్తున్నామన్నారు. వైసిపి నేతలు యూరియా కొరత అంటూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఎంపిగా చేసిన వంగా గీత నియోజవర్గానికి ఐదు సంవత్సరాల్లో ఐదుసార్లు మాత్రమే వచ్చారన్నారు. ఏ రోజైనా రైతుల కష్టాలు తెలుసుకున్నారా? అని ప్రశ్నించారు. ఏలేరు ఆధునికీకరణ వైసిపి పాలనలో నిలిపివేసి ఐదు నియోజకవర్గాల రైతుల పొట్ట కొట్టారని, రైతుల గురించి మాట్లాడే హక్కు వైసిపి నేతలకు లేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పరిమిత వినియోగమే మేలు

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకే రైతులు యూరియాను ఉపయోగించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా, వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయకుమార్ సూచించారు. మంగళవారం పెద్దాపురం మండలంలోని కట్టమూరులో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియాను పరిమితికి మించి ఉపయో గించరాదన్నారు. రైతులు ఎరువులు గురించి భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ ఎన్.దైవ కుమార్, ఎఒ కె.సంజయ్‌కుమార్, సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, ఎంపిటిసి సభ్యులు గుత్తుల సూర్యావతి, నీటి సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రామకృష్ణ, జనసేన నాయకులు రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సామర్లకోట మండలం అచ్చంపేట ఆరెస్‌కెను జెసి రాహుల్ మీనా, వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్ సందర్శించారు. దాన్యం సేకరణ, ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి రకాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. జీవ ఎరువుల వాడటం వలన కలిగే ఉపయోగాలని రైతులకు వివరించారు.

కార్టూ'నిజం'



సమస్యలపై నిలదీసిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగాన్ని నిలదీశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అరిగెల అచ్చియమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. చందుర్తిలో సారా బట్టీలు, సారా అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయని సంబంధిత శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మల్లవరంలో బెల్ట్ షాపుల్లో మద్యం ఎప్పుడుబడితే అప్పుడు లభిస్తుందని సర్పంచులు ఎ.సత్యనారాయణమ్మ అల్లిపాప అన్నారు. మండలంలో కొరత లేకుండా రైతులకు యూరియాను సరఫరా చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో నిర్మించిన గృహాలకు రావాల్సిని బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రీ సర్వేలో రైతులకు సర్వే డాక్యుమెంట్ చూపించడం లేదని ఎంపిటిసి సభ్యులు కంద పేర్రాజు సభ దృష్టికి తెచ్చారు. ఇఒపిఆర్‌డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి అచ్చియమ్మ

సాగర్‌కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇంటి పన్ను, కరెంటు బకాయిలు రూ.2,40,93,000 ఉన్నాయని, ఆయా బకాయిలను వసూలు చేసేందుకు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కోరారు. ఎక్సైజ్ ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ చెందుర్తి, మల్లవరం గ్రామాల్లో సారా తయారీ, అమ్మకాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సమావేశంలో వైస్ ఎంపిపి బత్తిన మంగ, డిటి సౌజన్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మనసాదేవి, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మోహనరావును సత్కరిస్తున్న రేషన్ డీలర్లు

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పోతుల

ప్రజాశక్తి - గండేపల్లి

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్‌రావు నియమితులయ్యారు. కాకినాడ జిల్లా నుంచి పోతుల మోహన్‌రావు ఎంపిక కావడంతో ఆయన స్వగ్రామమైన సింగరంపాలెంలో సోమవారం రాత్రి పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో డైరెక్టర్‌గా అవకాశం ఇచ్చిన ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పోతులను కలిసిన డీలర్లు

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పోతుల మోహన్‌రావును మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రేషన్ డీలర్ల అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బూర్లు సాయి, మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మడి గజాలు, ఉప్పలపాడు డీలర్ చాట్ల ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

క్యాష్ బ్యాగ్ చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మెయిన్ రోడ్‌లోని కుమార్ జ్యువెలరీ షాపు యజమాని క్యాష్ బ్యాగ్‌ను గుర్తు తెలియని వ్యక్తి దోచుకుపోయాడు. షాప్ యజమాని కాకినాడ శివాజీ మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో షాపు మూసివేసి క్యాష్ బ్యాగ్ పక్కన పెట్టి షాపుకి తాళాలు వేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి క్యాష్ బ్యాగ్ పట్టుకొని పరారయ్యాడు. బ్యాగులో సుమారు 2 లక్షలు ఉంటుందని యజమాని తెలిపారు. వెంటనే యజమాని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వి.మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష

ప్రజాశక్తి - గండేపల్లి

రోడ్డు ప్రమాద కేసులో డ్రైవర్‌కు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ శివనాగు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి..కర్ణాటక రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ హుస్సేన్ 2020 మే 10వ తేదీ ఉదయం 7 గంటలకు మురారి జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ప్రయాణికుడు గులివిందల సత్య నారాయణ తీవ్రగాయాలయ్యాయి. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి 11వ తేదీన మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఆయన పిల్లలు జహ్నవి, పార్థు గాయపడ్డారు. అప్పటి ఎస్ఐ టి.తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో నిందితుడైన హుస్సేన్‌కి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎల్.దేవీరత్నకుమారి 6 నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరపున ఆకుల లీలా నాగరోజా వాదనలు వినిపించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మల్లేపల్లి గ్రామానికి చెందిన మదపాటి సూరిబాబు(35) రోజువారి పని నిమిత్తం మంగళవారం తాళ్లూరు వెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో తాళ్లూరుకి-బొర్రంపాలెంకి మధ్య రోడ్డు ప్రక్కన నిలబడిన సూరిబాబును ప్రయివేటు ట్రావెల్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ యువి.శివనాగబాబు తెలిపారు.

అత్యాచారం కేసు నమోదు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం గ్రామానికి చెందిన ఒక బాలికపై అత్యాచారం ఘటనకు సంబంధించి కేసు నమోదు చేశామని ఎస్ఐ విఎన్‌వి.పవన్‌కుమార్ తెలిపారు. గోకవరం గ్రామానికి చెందిన మాగపు గాంధీ బాలికను ప్రేమలోకి దింపాడు. తన తల్లిదండ్రులకు పరిచయం చేస్తానంటూ బాలికను ఈ ఏడాది ఆగస్టు 8వ తేదీ ఉదయం 10.30 గంటలు సమయంలో తీసుకెళ్లాడు. గోకవరం గ్రామంలో ఆదిత్య హాస్పిటల్ వెనుక వీధిలోకి తీసుకువెళ్లి అక్కడ ఇంట్లో ఉంచాడు. తినేందుకు బిర్యానీ తీసుకొచ్చేందుకు గాంధీ బయటకు వెళ్లాడు. ఈ సమయంలో గోకవరం గ్రామానికి చెందిన గునిపే కిరణ్ బాలిక ఉన్న గదిలోకి ప్రవేశించి అత్యాచారం చేశాడు. ఈ మేరకు బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - పెరవలి

బైకు ఢీకొనడంతో గాయపడిన రావులపాలెం మండలం రావులపాడుకు చెందిన మహిళ కొప్పిశెట్టి వెంకయమ్మ(68) పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందింది. వెంకయమ్మ ఈ నెల 8న కడింపాడులో బంధువులను కలిసేందుకు వెళ్లింది. కడింపాడు సెంటర్‌లో దిగి బందువుల ఇంటికి వెళ్లేందుకు బైపాస్ రోడ్డు దాటుతుండగా బైకు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకయమ్మ తీవ్రంగా గాయపడింది. ఆమెను వెంటనే తణుకులోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆమె మంగళవారం మృతి చెందింది. ఆమె కుమారుడు కొప్పిశెట్టి వీరభద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన ఘటన కపిలేశ్వరపురం మండలం పడమర ఖండ్రిక గ్రామంలో మంగళవారం జరిగింది. అంగర పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం .. టేకి గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనివాస్(30) పడమరఖండ్రిక గ్రామంలో ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నాడు. పనుల్లో భాగంగా స్లాబ్ సెంటరింగ్ పనుల కోసం ఇనుప ఊచలను బిల్డింగ్ పైకి లాగు తుండగా అక్కడే ఉన్న 11 కెవివిద్యుత్ వైర్లు తగలడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు.అక్కడే ఉన్న మరో ఇద్దరు వనుం శ్రీను, గుత్తుల శివకృష్ణలకు స్వల్ప గాయాలు కావడంతో కపిలేశ్వరపురం సిహెచ్‌సికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని భార్య కుమారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ హరీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృతునికి భార్య కుమారి, 8, 6 సంవత్సరాల కుమారులు ఉన్నారు. చిన్న వయసులోనే శ్రీనివాస్ మతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.

రూ.1.5 లక్షల ఎరువులు సీజ్

ప్రజాశక్తి - అంబాజీపేట

వ్యవసాయ శాఖ మరియు విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్ మెంట్ (రాజమండ్రి) ఆధ్వర్యంలో మాచవరంలో ఎరువుల దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. విజిలెన్స్ టీం మరియు మండల వ్యవసాయ అధికాధికారి ఎ.ధర్మ ప్రసాద్ శ్రీ సుభాష్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి చేశారు. ఈ తనిఖీల్లో 5.20 మెట్రిక్ టన్నులు రూ.1 లక్షా 15 వేల 370 విలువైన సరుకు సీజ్ చేసి జెసి కోర్టుకు సమర్పించామని ఎఒ తెలిపారు.ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్‌పి ఎస్.తాతారావు (రాజమండ్రి), డిసిటిఒఎమ్.నవీన్ కుమార్, కానిస్టేబుల్ శివకుమార్, ఎఇఒ జాబెజ్ శాస్త్రి పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకులో గ్యాస్ లీకేజ్

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట వాటర్ ట్యాంకులో క్లోరిన్ గ్యాస్ లీకైంది దీంతో పిడబ్ల్యూడి సిబ్బంది బయటకు పరుగులు తీశారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి, సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. క్లోరిన్ గ్యాస్ 200 మీటర్ల వరకు వ్యాపించడంతో చుట్టూ ప్రక్కల ప్రజలు అస్వస్థకు లోనై భయాందోళనకు గురయ్యారు. పిడబ్ల్యూడి ఇ ఇ కాళ్ళ నాగరాజు, ఫైర్ సిబ్బంది కోన కృష్ణారావు, పిడబ్ల్యూడి సిబ్బంది సంతోష్ అస్వస్థకు గురి కావడంతో స్థానిక జిజిహెచ్‌కు తరలించారు. సంఘటన ప్రాంతానికి స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ అంకిత్‌కుమార్ చేరుకుని, లీకేజీకి గల కారణాలపై ఆరా తీవారు. ప్రజలు ఎవరు బయటకు రావద్దని పోలీసులు సూచించారు. సంబంధిత టెక్నీషియన్లు చేరుకుని గ్యాస్‌ను నిలుపుదల చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



సంఘటనా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస్

సిఇతో మల్లాడి భేటీ

పుదుచ్చేరిలో ఉన్న పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి కృష్ణారావు క్లోరిన్ గ్యాస్ లీకేజ్‌పై పిడబ్ల్యూడి సిఇ వీరసెల్వంతో భేటీ అయ్యారు. అస్వస్థకు గురై ఆసుపత్రిలో ఉన్న పిడబ్ల్యూడి, ఫైర్ సిబ్బందితోపాటు స్థానికులను మల్లాడి వీడియో కాల్‌లో మాట్లాడి ఆందోళన చెందవద్దన్నారు.

పశు వైద్య శిబిరాలు ఎంతో మేలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రభుత్వం నిర్వహించే పశు వైద్య శిబిరాలు పాడి రైతులకు ఎంతో మేలు చేస్తాయని ఎంపిపి రాయుడు సునీత, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అంబేద్కర్ అన్నారు. మంగళవారం మండలంలోని చొల్లంగిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా 58 గేదెలు, 14 ఆవులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి, కృత్రిమ గర్భనిర్ధారణ, నట్టల మందు ఉచితంగా పంపిణీ చేశారు. లింగనిర్ధారక వీర్యం, దాని ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ నెల 15 వ తేదీ నుంచి వచ్చే నెల 15 వ తేదీ వరకూ నెల రోజులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పశు సంవర్ధక శాఖ ఎడి డాక్టర్ డి.బ్రహ్మవేద తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయుడు గంగాధర్, కట్టా త్రిమూర్తులు, గర్రే లక్ష్మీనారాయణ, పులపకూర త్రిమూర్తులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కాంతారావు, పశు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు నట్టల మందు పంపిణీ చేస్తున్న ఎంపిపి సునీత

బాల్య వివాహాల నివారణకు కృషి

ప్రజాశక్తి - జగ్గంపేట

బాల్య వివాహాలు నివారణకు కృషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకటరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కులు- రక్షణపై శిక్షణ కార్యక్రమం జరిగింది. సిడిపిఒ ఎం.పూర్ణిమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలల హక్కులు, రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఎంపిడిఒ ఎవిఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత గామ స్థాయి అధికారులపై ఉందన్నారు సిడిపిఒ పూర్ణిమ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలతో పాటు ప్రభుత్వం నుంచి పొందే అన్ని పతకాలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సునీత, అమ్మాజీ, సర్పంచులు, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం మేలు

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రకతి వ్యవసాయం ఎంతో మేలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దుర్గాలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని అచ్చంపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయి పరిశీలన, వరిపంట పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో వాతావరణ కాలుష్యాన్ని, నీటి కాలుష్యాన్ని అరికట్టవచ్చునన్నారు. రైతులందరూ తొలకరికి ముందుగానే ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విత్తనాలను ప్రతిరైతు తమ పొలాల్లో వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఇన్‌ఛార్జ్ జె.శ్రీదేవి, మండల వ్యవసాయాధికారి వంగపండు మురళీధర్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - రౌతులపూడి, సామర్లకోట, కాకినాడ రూరల్

మండలంలోని బలరాంపురం మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం గోడి ప్రసన్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం ఆయనను ఘనంగా సత్కరించారు. సర్పంచ్ పైల సీత, ఎంపిటిసి శ్రీసోమరౌతు రవి, సొసైటీ అధ్యక్షులు పైల పైడ్రాజు ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం మల్లేశ్వరి, ఉపాధ్యాయులు ఆర్‌విఆర్. మూర్తి, కెవి.రమణ, స్థానిక నాయకులు పైల నాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షులు ఎగదాస్ నాగేశ్వరరావు, కాకి సత్తిబాబు పాల్గొన్నారు. అలాగే సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కెవివి.సత్యనారాయణను కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.లీలాశ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అలాగే కాకినాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంఎల్ఎ పంతం నానాజీ అవార్డు గ్రహీతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ తుమ్మల రంగారావు, ఎంపిపి అనంతలక్ష్మి ఎంపిడిఒ పసుపులేటి సతీష్, ఖాదీ బోర్డు డైరెక్టర్ శిరంగు శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



రౌతులపూడిలో ప్రసన్నను సత్కరిస్తున్న స్థానికులు

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) కోర్టువారి సముఖమునకు

I.A.No.1064/2022 in

FDIA.NO.5/2021 OS.No.13/2012

Between:-

గుత్తుల నారాయణమ్మ (Died) Onther.

పిటిషనర్ను/వాదులు

గుత్తుల సత్యనారాయణ(Died) Others.

రెస్పాండెంట్లు/ప్రతివాదులు

రెస్పాండెంట్లు:-

R5:- పెచ్చెట్టి రమాదేవి,భర్త సత్యనారాయణ, వయస్సు 40సం॥లు, హిందూ, గృహిణి, గంటి గ్రామం, పి.గన్నవరం మండలం, డా॥బి.ఆర్.ఎ. కోనసీమ జిల్లా

R6:- గుత్తుల ప్రసాద్, తండ్రి సత్యనారాయణ, వయస్సు 35సం॥లు, హిందూ, వ్యాపారం,గంటి గ్రామం, పి.గన్నవరం మండలం, డా॥బి.ఆర్.ఎ. కోనసీమ జిల్లా

R7:- కాండ్రేగుల కాళేశ్వరి, భర్త కృష్ణ, వయస్సు 30సం॥లు, హిందూ, గృహిణి, గంటి గ్రామం, పి.గన్నవరం మండలం, డా॥బి.ఆర్.ఎ.కోనసీమ జిల్లా

R8:- వరసాల ప్రియాంక, భర్త నాగరాజు, వయస్సు 25సం॥లు, హిందూ, గృహిణి, గంటి గ్రామం, పి.గన్నవరం మండలం, డా॥బి.ఆర్.ఎ. కోనసీమ జిల్లా

పై నెంబరు **Order 21 R4CPC** పిటిషన్‌లో **R5 to R8** రెస్పాండెంట్లుకు నోటీసులు అమలుకు గాను శ్రీ కోర్టువారు ద్వారాను రిజిష్టరు పోస్టల్ ద్వారాను పలు పర్యాయములు పంపించిననూ అమలు జరగనందున సదరు **R5 to R8** రెస్పాండెంట్లుకు నోటీసులు అమలు నిమిత్తం **ది.24-09-2025 సం॥రం** తేదిన శ్రీ కోర్టువారు ఎదుట **ఉదయం10.30ని॥లకు** హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

అడపా వెంకటసత్యప్రసాద్
అడ్వకేట్, అమలాపురం
సెల్.9848032464

మత్స్యకార సొసైటీ అధ్యక్షునిగా రామకృష్ణ

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని గొల్లలగుంట మత్స్య సహకార సంఘ అధ్యక్షునిగా బత్తిన రామకృష్ణ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి, తుని ఎఫ్‌టిఒ సిహెచ్ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో మంగళవారం సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. సంఘ అధ్యక్షునిగా రామకృష్ణ, కార్యదర్శిగా తలారి పాపారావు, కార్యవర్గ సభ్యులుగా దారా భాస్కరరావు, తలారి చిన్న అప్పారావు, తలారి సత్తిబాబు, ఇజ్జిన ప్రేమా నందం, తలారి రాజు, రేగుళ్ల వెంకటరమణ, రేగుళ్ల వీర వెంకటరమణ ఎన్నికయ్యారు. వారికి ఎన్నికల అధికారి నియామక పత్రాన్ని అందజేశారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తాని అన్నారు.



నియామకపత్రాన్ని అందిస్తున్న మత్స్యశాఖ అధికారి



ఎసిటి కేంద్రాన్ని పరిశీలిస్తున్న వివిధ విద్యా సంస్థల ప్రిన్సిపల్స్

సైన్స్ సెంటర్‌ను సందర్శించిన ప్రిన్సిపల్స్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్‌ను మంగళవారం విజయవాడకు చెందిన 25 స్కూల్స్, ట్యుటోరియల్‌కు చెందిన ప్రిన్సిపల్స్ సందర్శించారు. సైన్స్ సెంటర్లోని ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, ఇన్నోవేషన్ ప్రయోగశాలలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి ప్రయోగశాలల అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం, ప్రయోగాల పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ సైన్స్ సెంటర్ను నిర్వహిస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు.

స్థల వివాదంపై అధికారుల పరిశీలన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం డ్రెయినేజీ చెంతన ఉన్న ప్రభుత్వ భూమిలో వివాదస్పదంగా మారిన స్థలాన్ని అధికారులు మంగళవారం పరిశీలించారు. సంబంధిత డాక్యుమెంట్లు తీసుకుని ఇరు వర్గాలను బుధవారం తహశీల్దార్ కార్యాలయానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి వీరబాబు, స్థానిక విఆర్ఒ చిన్ని పాల్గొన్నారు.

పాస్ పోర్టు పోయినది

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం గ్రామం, డి.నెం.7-111, కాపురస్తులు, మురాల సత్యవేణి భర్త: లాజరు అను నాయొక్క **పాస్‌పోర్టు నెం. V6132588 ది.09-09-2025న** తేదీన సమిశ్రగూడెం గ్రామం నుండి నిడదవోలు వెళుచుండగా దారి మార్గంలో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

మురాల సత్య వేణి
భర్త : లాజరు సెల్‌నెం.8008654131

ప్రకటన



కీ॥శే॥ పెసింగి సుబ్బాయమ్మ (లేటు)

డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, చింతపల్లిలంక, అన్నంపల్లి పంచాయతీ, డోర్‌నెం.4-167, కాపురస్తురాలు పెసింగి సుబ్బాయమ్మ (లేటు), భర్త వీర్రాజు(లేటు)ల కుమారుడు పెసింగి రంగనాయకులు వ్రాయించి ఇచ్చిన ప్రకటన. నా తల్లి పెసింగి సుబ్బాయమ్మ (లేటు) అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని మా ఇంటి వద్ద **ది.24-02-2021సం॥లో** మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

పెసింగి రంగనాయకులు
తండ్రి వీర్రాజు(లేటు) డోర్.నెం. 4-167, అన్నంపల్లి పంచాయతీ, చింతపల్లి లంక, ముమ్మిడివరం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్‌నెం. 95025 12888.

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి - పెరవలి

ఖండవల్లి గ్రామానికి చెందిన వివాహిత పెచ్చెట్టి జ్యోత్స్న అదృశ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. వినాయక చవితి పండుగకు ఖండవల్లిలో ఆమె పుట్టింటికి వచ్చింది. అప్పటి నుంచి ఖండల్లిలోనే ఉంటోంది. ఈ నెల 8న ఇంటి నుంచి కుమార్తె అదృశ్యమైంది. ఈ మేరకు తల్లి వనచర్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమె వివరాలు తెలిసిన వారు 9440796642 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీ కొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

లారీ ఢీ కొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఠాణేలంక, పళ్ళవారిపాలెం వెళ్లే ఆర్అండ్‌బి ప్రధాన రహదారిపై రాజుపాలెం వద్ద మంగళవారం కొబ్బరి డొక్కల లోడుతో వెళ్తున్న హైజర్ లారీని తప్పించ బోయి మోటారు సైకిల్ పై వెళ్తున్న కూనలంక గ్రామానికి చెందిన కొప్పిశెట్టి గంగా రాజు(45) లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.దీనిపై ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేశారు.

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
(మైనరు చుండూరు రుషితచౌదిరి వయస్సు 10 కొరకు)
G.W.O.P 85/2025

Between:-

చుండూరు శ్రీనివాసరావు తండ్రి సోమయ్య, హిందువు, వయస్సు50, R/o.D.No.8-63, కొండపల్లి, ఇబ్రహిం పట్నం, కృష్ణాజిల్లా. **...పిటీషనర్**

మరియు

Nill ...**రెస్పాండెంట్స్**

పైనెంబరు గార్డియన్ గ్రంథంలో చనిపోయిన చుండూరు అన్నపూర్ణ గారి కుమార్తె అయిన చుండూరు రుషిత చౌదిరి మైనరు అయినందున పిటీషర్ చుండూరు శ్రీనివాస్ గారిని గార్డియన్ నియమించమని మరియు మైనరు యొక్క అభివృద్ధి, చదువుకొరకు,ఆమెకు గల 1/3వంతు వాటాను వారితో పాటు ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని విక్రయించుటకు అనుమతులు కోరుతూ దాఖలు చేసిన G.W.O.P లో ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ది.19-09-2025 ఉదయం 10.30ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా పిడింగొయ్యి సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామ పంచాయితీ ఏరియాలోని కాతేరు రెవిన్యూ గ్రామం తాలూకు ఆర్.యస్.నెం.117 రు పూరా య.40-72ట్లు భూమిల శ్రీశ్యామలాంబ అమ్మవారి దేవస్థానము భూమి ఛ.గ.115.88లు స్థలముపోనూ మిగిలిన భూమిలో చ.గ.153లు స్థలములో ది.30-03-2002 సం॥రం॥ తేదీన కాతేరు గ్రామ పంచాయితీ ది.12-06-2002 సం॥రం॥ తేదీన ప్రొసీడింగ్ నెం.225/2001-2002రుగా అప్రూవ్ కాబడిన బిల్డింగ్ ప్లాను స్థలములో నిర్మించిన డోరునెం.12-2-250రు గల ఆర్.సి.సి.గ్రౌండ్ మరియు ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్ మేడ యింటికి హద్దులు కొలతలు.

తూర్పు:- కోడూరు నారాయణరావు గారు వగైరాలు ఇంటిగోడ అ.69-0లు
దక్షిణం:- రాజవీధి అ 19-3లు
పడమర:- పాలచర్ల సురేష్ కుమార్ గారి స్థలం అ 69-0లు
ఉత్తరం:- ఈదల రంగారావు గారి స్థలం అ 20-60లు

కె.హనుమంతరావు
అడ్వకేట్
రాజమండ్రి ... రాజమండ్రి
ది.09-09-2025 ... సెల్.9849690996

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
O.S. No.52 / 2022

Between:

కలగర వెంకట నరసమాంబ కుమారి...వాది

మరియు

కారంచేటి శ్రీరామచంద్రమూర్తి మరియొకరు ...ప్రతివాదులు

To: D2: కారంచేటి విశ్వార్క చైనులు
S/o. శ్రీరామచంద్రమూర్తి, 27 సం॥లు, డో.నెం.3-142/13, దత్తసాయి నగరం, మాధవపట్నం, సామర్లకోట మండలం.

పై నెంబరు దావాను వాదిగారు దావా పరిహారము నిమిత్తము దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు సమన్లు పంపినను అందుకొనక త్రిప్పివేయుట మూలకంగా మీకు యిందు మూలముగా నోటీసు అమలు జరిపించుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. కావున యిందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం **ది.06-10-2025**వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై తేదీనాడు పై కోర్టువారి ఎదుట ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు యున్న తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావా మీ పరోక్షములో నిర్ణయించబడునని గ్రహించగలరు.

K.V.V. చలపతి, అడ్వకేటు
డో.నెం.5-161/2,5, శివాలయం ఎదురుగా
కాకినాడ ... రామేశ్వరం, పెదపూడి మండలం
ది.09-09-2025 ... సెల్: 9848260426

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు
O.S.No.308/2020

Between:-

కోమల్లపల్లి సుభద్రబాను **...వాది**

మరియు

సోమరిపేట జానకమ్మ మరియు వగయిరాలు **...ప్రతివాదులు**

5వ ప్రతివాది:- సోమరిపేట శ్రీదేవి భర్త(లేటు) శ్రీనివాసు, మయస్సు 32సం॥లు, డోర్‌నెం. **GF6** రాజీవ్ గృహకల్ప, పేర్రాజుపేట, ఆర్.టి.సి కాంప్లెక్స్ దగ్గర, కాకినాడ.

పై నెంబరు దావాలో 5వ ప్రతివాదికి శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావాసమన్లు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావునా శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.06-10-2025సం॥** తేదిన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని మీ ప్లీడరు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారు ఆర్డరు ప్రకారం)

జి.వి.కృష్ణ ప్రకాష్
అడ్వకేట్ కాకినాడ
సెల్.9848162554

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో అమలాపురం

I.A.1490/2024, I.A.1491/2024,

I.A 1492/2024, in

FDP 1306/2018, O.S.12/2012

Between:-

కముజు నాగవెంకట సత్యప్రసాద్ **...పిటీషనరు/వాది**

మరియు

1. లంకే వీర్రాజు (డైడ్)

R2. లంకే నాగబాబు S/o. Late లంకే వీర్రాజు, వయసు 28సం॥లు, హిందూ, డోర్‌నెం.3-189, కాట్రేనికోన విలేజ్, కాట్రేనికోన మండలం, డా॥బి.ఆర్.ఎ.కోనసీమజిల్లా.ఎ.పి

R3. నామాడి విజయలక్ష్మి W/o. వెంకటేష్, D/o Late లంకే వీర్రాజు, వయసు 26సం॥లు, హిందూ, వేట్లపాలెం విలేజ్, కాట్రేనికోన మండలం, డా॥బి.ఆర్.ఎ. కోనసీమజిల్లా.ఎ.పి **...రెస్పాండెంట్లు/ప్రతివాదులు**

పై నెంబరు గ్రంథములో రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపగా మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హజరు నిమిత్తము **ది.16-09-2025** తేదికి వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

కాండ్రేగుల వర ప్రసాద్
అమలాపురం ... న్యాయవాది.
ది.08-09-2025 ... సెల్.9393003681

IN THE COURT OF THE CIVIL JUDGE AT BHIMAVARAM (SENIOR DIVISION)

I.P.No. 30/2025

1. Names and Addressess of the Petitioners:

1. Chintalapudi Veera Sankara Rao, S/o Satya Rao, Hindu, Male, Aged 52 years, D.No.5-138, Market Road, Vissakoderu Village, Palakoderu Mandal, West Godavari District, Andhra Pradesh, Cell No. 98493 45321, No Mail id
2. Chintalapudi Padma, W/o. Chintalapudi Veera Sankara Rao, Hindu, Female, Aged 49 Years, D.No.5-138, Market Road, Vissakoderu Village, Palakoderu Mandal, West Godavari District, Andhra Pradesh, Cell No. 98493 45321, No Mail id

1. Names and Addressess of the Respondents :

1. Gokavarapu Krishna Murthy, s/o Venkatasetti, Hindu, Male, Aged 56 years, High School Opposite, Muramulla, Ambedkar Konaseema District-533220, Cell Nos.89192 76135, 98669 464 10, No Mail Id.
2. Javadi Raju, s/o Suryanarayana, Hindu, Male, Aged 44 years, Gandhi Nagar, Gunupudi, Bhimavaram, West Godavari District - 534201, Cell No.99491 32582
3. Nandamuri Srinivas, s/o Rangarao, Hindu, Male, Aged 46 years, D.No.13-1-5, B&N Road, Gunupudi, Bhimavaram, West Godavari District - 534201, Cell No.98665 76876
4. Vegirouthu Srinivasu Rao, S/o. Satyarao, Hindu, Male, Aged 50 years, Godasivari Palem, Cell No. 98662 98634, No Mail Id.
5. Thummala Buchibabu, s/o Not Known, Hindu, Male, Aged 45 years, Panduranga Swamy Temple Street, Kakinada-533003, Cell No.98498 41234, No Mail Id.
6. Bonam Babulu, s/o Suryanarayana, Hindu, Male, Aged 60 years, Ambedkar Konaseema District, Manikyamba Nagar, Muramalla - 533220, Cell No.63011 88578, No Mail Id.
7. Tirumala Raju Satish Raju, s/o Not Known, Hindu, Male, Aged 50 years, Satish Auto Electrical and Battery Works, No.70,4/6/2, Sarpavaram Junction, Near Venkateswara Swamy temple, Ramanayya Peta Kakinada-533001, cell No. 96761 38999
8. Peddi Reddy Rambabu, S/o Swamy naidu, Hindu, Male, Aged 45 years, Ambedkar Konaseema District, Manikyamba Nagar, Muramalla - 533220, Cell No.97041 97111, No Mail Id.
9. Thoram Srinivasu, s/o Rajarao, Hindu, Male, Aged 42 years, Ambedkar Konaseema District, Manikyamba Nagar, Muramalla-533220, Cell No.98668 36666, No Mail Id.
10. Korlapati Venkateswara Rao, s/o Not Known, Hindu, Male, Aged 60 years, Ambedkar Konaseema District, T Kothapalli-533220, Cell No.94913 60846
11. Korlapati Sattibabu, s/o Venkateswara Rao, Hindu, Male, Aged 42 years, Ambedkar Konaseema District, T Kothapalli-533220, Cell No.99497 51336
12. Naagabatla Ramesh, s/o Somubabu, Hindu, Male, Aged 45 years, Ambedkar Konaseema District, Manikyamba Nagar, Muramalla-533220, Cell No.99896 38269
13. Gokavarapu Srinivasa Rao, Satyanarayana, Hindu, Male, Aged 48 years, Ambedkar Konaseema District, Serabayya heruvu Opposite, Muramalla-533220, Cell No.84988 12777
14. Gokavarapu Venkataraju, s/o Veerabadrayya, Hindu, Male, Aged 48 years, Ambedkar Konaseema District, Santhiniketan High school, Muramalla-533220, Cell No.9866946388
15. Menda Adhibabu, S/o Venkata Reddy, Hindu, Male, Aged 40 years, Kolavaari Meraka, Komaragiri-533220, Cell No.99494 94119
16. Menda Naga Babu, S/o Venkata Reddy, Hindu, Male, Aged 35 years, Kolavaari Meraka, Komaragiri-533220, Cell No.99631 11797
17. Chintalapudi Babulu, S/o Bullitatha, Hindu, Male, Aged 52 years, Ambedkar Konaseema District, Pasuvulanka-533220, Cell No.94932 79919
18. Illa Srinu, S/o Not Known, Hindu, Male, Aged 48 years, Pithanivari Palem. Ambedkar Konaseema District, Muramalla-533220, Cell No.99494 95987
19. Peddireddi Venkanna, S/o Swamy naidu, Hindu, Male, Aged 52 years, Ambedkar Konaseema District, Muramalla-533220, Cell No.87901 40222
20. Marella Nageswara Rao, s/o Satyanarayana, Hindu, Male, Aged 56 years, Ambedkar Konaseema District, Panchayathi Road, Pasuvularka-533220, Cell No.97044 58819
21. Dhulipudi Babi, S/o Venkateswara Rao, Hindu, Male, Aged 45 years, Ambedkar Konaseema District, Manikyamba Rice Mill, Pasuvulanka-533220, Cell No.90000 47777
22. Dhulipudi Srinivasa Rao, S/o Satyanarayana, Hindu, Male, Aged 55 years, Manikyalamma temple backside, Ambedkar Konaseema District, Pasuvulanka-533220, Cell No.86391 76746
23. Bande Babi, S/o Not Known, Hindu, Male, Aged 48 years, D.No.65-1-3/1, Bande Vihari Apartment, Plot No.201, Narasanna Nagar, Karanam Gari Junction, Kakinada-533003, Cell No.99080 91234
24. Katari Srinu, S/o Not Known, Hindu, Male, Aged 52 years, Beside of Sai High school, Ambedkar Konaseema District, Muramalla-533220, Cell No.80748 80488
25. Nagabatla Badri, S/o Surya Bhaskara Rao, Hindu, Male, Aged 53 years, ataipuram, West Godavari district, Andhra Pradesh-534406, Cell No.85000 03413
26. Nemani Jagan Mohan alias kamma doctor, S/o Not Known, Hindu, Male, Aged 58 years, Janatha Hospital, Mummidivaram, Ambedkar Konaseema District-533216, Cell No.98497 91278
27. Nadimpalli Deleep Varma, S/o Srinivasa Raju, Hindu, Male, Aged 38 years, Ambedkar Konaseema District, Muramalla-533220, Cell No.99898 45452
28. Gadiraju Venkata Subba Raju (GVS Raju), S/o Not Known, Hindu, Male, Aged 55 years, Tirumala Agencies Petrol Bunk, Kesanakurru-533220, Cell. No.92462 28666
29. Pepakayala Kalyan, S/o Not Known, Hindu, Male, Aged 35 years, Tiles Shop, Narsipatnam, Andhra Pradesh-531116, cell No.95507 24728
30. Karnasula Pushparaj, S/o Not Known, Hindu, Male, Aged 58 years, Turangi, Sivalayam backside, Kakinada District-533016, Cell No.88854 52221
31. Undamatla Paramnesh (Mahesh Traders), S/o Not Known, Hindu, Male, Aged 40 years, Kesavaram, Aalamuru Mandal, Andhra Pradesh-533341, Cell No.96524 18888
32. Ainampudi Ashok, S/o Narayana Raju, Hindu, Male, Aged 30 years, Sai Shatriya Foods, Nagamalli Thota Junction, Kakinada-533004, Cell No.96767 14727
33. Guntur Krishnam Raju, S/o Guntur Rama Raju, Hindu, Male, Aged 53 years, Shatriya Foods, Jntuk opposite, Kakinada-533003, Cell No.99519 65198
34. Basava Bulli alias Jogarao, S/o Karanam, Hindu, Male, Aged 45 years, Gokulam street, Beside Church, Kakinada-533003, Cell No.98498 41234
35. Tadala Tataji, S/o Not Known, Hindu, Male, Aged 52 years, Rajupalem, Kuragayala Commission, Mumidivaram-533216, Cell No.98660 93243
36. Jagatha Venkateswara Rao, S/o Not Known, Hindu, Male, Aged 55 years, Near Sridevi takies, Iron shop, Mumidivaram-5332 16, Cell No.99633 77558
37. Naadhella Lakshmi Phani, S/o Not Known, Hindu, Male, Aged 40 years, Anesthesia Doctor, Ashok Nagar, SBI Bank Back side Apartment, Kakinada-533003, Cell No.89980 67181
38. Avidi Venkata Lakshmi, D/o Suramma, Hindu, Female, Aged 36 years, Near Patha Marri Chettu, Near Godavari, Cycle Stand, Ambedkar Konaseema District, Muramalla-533220, Cell No.95503 30258
39. Akkala Kumar Swamy (Gold Merchant), S/o Not Known, Hindu, Male, Aged 55 years, Opposite to Government Hospital, Amalapuram-533201, Cell No.80192 11345
40. Dhulipudi Venkateswara Rao, S/o Muthyam garu, Hindu, Male, Aged 56 years, Pasuvulanka, Ambedkar Konaseema District-533220, Cell No.99593 78777
41. Sunkara Nagababu, S/o Rajarao, Hindu, Male, Aged 48 years, Pasuvulanka, Ambedkar Konaseema District-533220, Cell No.97047 11777
42. Kurapati Venkata Rama Krishnarao, S/o Venkata Swamy, Hindu, Male, Aged 65 years, Penumantra Mandal, Polamuru Village, West Godavari District-534238, Cell No.91775 51514
43. Kunchanapalli Satyanarayana, S/o Subbarao, Hindu, Male, Aged 52 years, Sivalayam Road, Ambedkar Konaseema District, Muramalla-533220, Cell No.99638 34775
44. Kola Veeraju alias Chinna Babu, S/o Not Known, Hindu, Male, Aged 55 years,Kolavrari meraka, Kommara Giri Village, Ambedkar Konaseema District-533220, Cell No.98669 46146
45. Ponakala Satish, S/o Annavaram, Hindu, Male, Aged 45 years, Muramalla Main Road, Ambedkar Konaseema District-533220, Cell No.99666 64999
46. Vanamu Satti Babu, S/o Not Known, Hindu, Male, Aged 53 years, Chicken Business, Muramalla Market, Ambedkar Konaseema District-533220, Cell No.90140 99947
47. Tadala Veerraju alias Baburao, S/o Not Known, Hindu, Male, Aged 70 years, Near Balaji School, Mummidivaram, Ambedkar Konaseema Districi-533220, Cell No.99637 45969
48. Official receiver, Eluru, West Godavari District

పై నెంబరు పిటీషనర్స్ అయిన చింతలపూడి వీరశంకరరావు, చింతలపూడి పద్మ వారిని ఇన్సాల్వెంట్సుగా ఉత్తర్వులు జారి చేయమని మరియు వారి తాలూకా స్థిర, చరాస్తులను అఫిషియల్ రిసీవర్ గారికి అడ్మినిస్టర్ చేయమని శ్రీయుత పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకొని యున్నారు. దానిపై ప్రజానీకానికి ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల **ది. 07-10-2025వ తేదిన** ఉదయం గం. 10-30 ని॥లకు శ్రీయుత పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.

A. Peddi Raju B.A. B.L.,
Dt: 09-09-2025 ... Advocet, Bhimavaram